WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

29-1-2025



## ముఖ్యమంత్రిని కలిసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా, జనవరి 28, మహా: వైరా శాసనసభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# త్రిష అంటేనే విజయం..!

- పేరుకు తగ్గట్టే ఆటలో రాణింపు
- మంత్రి పొంగులేటి అభినందన
- అండర్ -19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీల్లో రాణిస్తున్న గొంగడి త్రిష



త్రిష అంటేనే అచ్చమైన తెలుగులో విజయమని అర్ధమని ఆ పేరుకు తగ్గట్టే అంతర్జాతీయ మహిళా క్రికెట్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష రాణిస్తోందని తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు

06



## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి మంత్రి తుమ్మల లేఖ

- ఆర్ఓఎన్‌హెచ్ ఏఐకి కూడా లేఖ రాసిన మంత్రి
- ఖమ్మం జిల్లా రహదారులను విస్తరించాలని తుమ్మల వినతి
- పలు బ్రిడ్జిలను నూతన నిర్మాణాలు చేపట్టాలని కోరిన మంత్రి
- రహదారులతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయండి
- రహదారుల విస్తరణతో పర్యాటకం అభివృద్ధి చెందుతుంది
- పలు జాతీయ రహదారుల నిర్మాణం చేయాలని కోరిన మంత్రివర్యులు తుమ్మల

07

కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసు కోవాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతోనే అబివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల అన్నారు.

## కాంగ్రెస్ వాగ్దానాలు అమలుచేయాలి

### చంద్రుగొండ బిఆర్ఎస్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు



అశ్వారావుపేట/చంద్రుగొండ, జనవరి 28, మహా: చంద్రుగొండ మండల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతా రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ హామీలతో ప్రజలను మోసం చేసిందని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు.



# ముఖ్యమంత్రిని కలిసిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వైరా, జనవరి 28, మహా:** వైరా శాసన సభ్యుడు మాలోత్ రాందాస్ నాయక్ , రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, రాందాస్ నాయక్, ముఖ్య మంత్రి వైరా నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై చర్చించారు. మౌలిక వసతుల ఏర్పాటుకు, సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని, వాటి ప్రొసీడింగ్స్ త్వరగా జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశం తరువాత, ముఖ్యమంత్రికి రాందాస్ నాయక్ , ఆయా నాయకులతో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభివాదించారు.

## కాంగ్రెస్ వాగ్దానాలు అమలుచేయాలి

**చంద్రుగొండ బిఆర్ఎస్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**



**అశ్వారావుపేట/చంద్రుగొండ, జనవరి 28, మహా:** చంద్రుగొండ మండల బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు రేగా కాంతారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ హామీలతో ప్రజలను మోసం చేసిందని, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలు ఇప్పుడు బిఆర్ఎస్ పాలనకు మద్దతు ఇస్తున్నారని, ప్రతి గ్రామంలో బలమైన కార్యకర్తల బృందాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ, కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ప్రజల నమ్మకాన్ని పెంచాయని అన్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత గాయపడిన కార్యకర్తలను రేగా, మెచ్చా మరియు బిఆర్ఎస్ నాయకులు వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీరామమూర్తి, వగ్గెల పూజ, యుఎస్ ప్రకాష్ రావు, మోటూరి మోహన్, నారం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్‌తో చర్చ

**ఖమ్మం, జనవరి 28, మహా:** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంగళవారం కలెక్టరేట్‌ను సందర్శించి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గంలోని మండలాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు పరిస్థితులపై సమీక్షించారు. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం, నీటి పారుదల ప్రాజెక్టుల పురోగతి, విద్య, వైద్య రంగాల్లో అనుసరించాల్సిన ప్రణాళికలపై కలెక్టర్‌తో విస్తృతంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మరింత వేగవంతంగా అమలు చేయాలని కోరారు. సమావేశంలో ప్రజలకు లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాల అమలు మరియు నిధుల వినియోగంపై పూర్తి స్థాయి సమగ్రతతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అభివృద్ధి పనుల విషయంలో జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి సంబంధించి ప్రభుత్వంతో సమన్వయం



కుదుర్చుకుని ముందుకు సాగాలని నిర్ణయించారు. ఇల్లందు ప్రాంత ప్రజలకు మరింత సౌకర్యాలు అందించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు.

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులుగా తిరిగి ఎన్నిక



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 28 , మహా:** ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లాలో జరిగిన సిపిఎం తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలలో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి మచ్చ వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, ఎజె రమేష్ లు రాష్ట్ర కమిటీ సభ్యులుగా తిరిగి ఎన్నికయ్యారు . ఎన్నికైన వారికి పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు వివిధ పార్టీల నేతలు అభినందనలు తెలిపారు.

## 87 కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరు

**ముదిగొండ జనవరి 28(మహా ):** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు 87 చెక్కు లను ప్రభుత్వము మంజూరు చేసిందని, ఆచెక్కులను బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ గరిడి నరసింహారావు లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తహశీల్దార్ కె సునీతఎలిజిబెత్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు సకాలంలో తహశీల్దార్ కార్యాలయముకు హాజరై చెక్కులను తీసుకోవాలని ఆమె కోరారు.

FOLLOW: @ANNTELUGU
29-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# పారిశుధ్య కార్మికుల సమస్యలపై జనవరి 30న ధర్నా




**ఖమ్మం సిటీ, జనవరి 28 , మహా:** ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం వద్ద జనవరి 30న పారిశుధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని టి.యు.సి.ఐ ఖమ్మం ఏరియా కమిటీ కార్యదర్శి కే.శ్రీనివాసులు పిలుపునిచ్చారు.స్థానిక రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో కే.శ్రీనివాసులు ప్రసంగించారు. ఖమ్మం నగర పారిశుభ్య నిర్వహణలో కార్మికుల పాత్ర కీలకమని, కానీ రాష్ట్ర ప్రభుత్వం వారిని నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పని సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలని, కార్మికులకు రూ.26,000 వేతనం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.పారిశుధ్య కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం అందించడంతో పాటు, ఖమ్మం పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కొత్త కార్మికులను నియమించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కార్మికులను పర్మినెంట్ చేయడం ద్వారా వారి జీవన స్థితిగతులు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సమావేశానికి యూనియన్ నాయకులు బొడ్డుపల్లి బాబు, మోహన్ రావు, నాగరాజు, వీరబాబు, ఎస్.వెంకన్న, దేవగుంటి నాగరాజు తదితరులు హాజరయ్యారు.

# పిడిఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి..



**పాలేరు, జనవరి 28,మహా:** విద్యారంగ బలోపేతం కోసం, విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం, ఫిబ్రవరి 4,5 తేదీలలో బత్తుల నగర్, భద్రాచలం పట్టణంలో జరిగే పిడిఎస్యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా నాయకులు శ్రీను, వినయ్ సాదిక్ లు పిలుపునిచ్చారు. స్థానిక కుసుమంచి మండలం జె వీ అర్ కాలేజీ నందు వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యూ ఖమ్మం జిల్లా నాయకులు శ్రీను, వినయ్, సాదిక్ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేజికించుకునేందుకు ప్రతిపక్షంలో ఉండి విద్యార్థుల తరపున గొంతు విప్పిన రేవంత్ రెడ్డి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ బలోపేతానికి ఏమాత్రం కృషి చేయడం లేదనే సత్యాన్ని రాష్ట్రంలో మేధావులు, ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు, గుర్తించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ నాయకులు మానస, కావ్య, ప్రియాంక ,సాహితి సందీప్, నాసిర్, అశోక్,ప్రణయ్, ప్రసాద్,స్టాలిన్, మణికంఠ, వెంకటేష్, లక్ష్మణ్, అనిల్ పాల్గొన్నారు.

# డీఈవో అక్రమాల పై విచారణ జరిపించాలి

**నేలకొండపల్లి, జనవరి 28 మహా:** జిల్లా విద్యాశాఖ అధికారి అక్రమాల పై విచారణ జరిపించాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన. మాట్లాడారు...ఉపాధ్యాయుల బదీలీల కౌన్సిలింగ్'లో నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. డీఈవో తీరు పై రాష్ట్ర, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా కు 36 మంది స్పౌజ్ ఉపాధ్యాయులు 45 మంది పరస్పర బదిలీలలో జిల్లా కు వస్తే నేటికి వారికి నియామకపు ఉత్తర్వులు ఇవ్వలేదని ఆరోపించారు. గత బదిలీలలో కూడ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ఆరోపించారు.



# సింగరేణి వ్యూహాల చాటున కిష్టారం ప్రజల ఆవేదన

**త్యాగం చేసిన భూములు, కోల్పోయిన ఆరోగ్యం | ఆవేదనలో చిక్కుకున్న పల్లె ప్రజల జీవనయానం**

**సత్తుపల్లి, జనవరి 28: మహా:** ఒకప్పుడు ప్రకృతి రమణీయతకు, సమృద్ధి శ్యామల్యానికి నిలయం కిష్టారం గ్రామం. వందల ఏళ్లుగా ఈ గ్రామం దట్టమైన అడవుల మధ్యన, ఆహ్లాదకరమైన వాతావరణంలో పుష్కలమైన జల వనరులతో, సమృద్ధి పంట పొలాలతో వెలిగిపోయింది. గ్రామమంతా మట్టితో కలిసిపోయిన జీవనశైలి, ప్రతి కుటుంబం వ్యవసాయం, పశు సంరక్షణతో జీవనం గడిపేది. దట్టమైన అడవుల్లో లభించే తునికాకు సేకరణలో గ్రామం అగ్రగామిగా పేరుగాంచింది. ఆదివాసుల సమాజంలో ఎల్లప్పుడూ కష్టపడి పని చేసి సంతోషాన్ని పొందడం జీవనమార్గంగా ఉండేది. రైతుల పొలాలు రెండుసార్లు పంటలతో పుష్కలంగా నిండిపోయేవి. చెరువుల నుంచి మత్స్య సంపద లభించేది. పశు సంరక్షణ ద్వారా గ్రామంలో జీవనోపాధి శక్తివంతమైంది. ఎండ వేడి గురించి వినడమే తప్ప ఆ అనుభవం తెలియని గ్రామం, అప్పుడు సంపదతో కళకళలాడేది.

## సింగరేణి హామీల చాటులో ప్రజల త్యాగం

2003 నాటికి సింగరేణి బొగ్గు గనుల సంస్థ గ్రామంలో గనుల తవ్వకానికి ప్రణాళిక సిద్ధం చేసింది. ప్రభుత్వాలు, సంస్థ అధికారులు గ్రామ ప్రజలను ఆశావహ భవిష్యత్తుతో నమ్మబలికారు. గ్రామ భూములు త్యాగం చేస్తే, ప్రజల పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని, గ్రామాభివృద్ధి జరుగుతుందని హామీలు ఇచ్చారు. గ్రామ ప్రజలు దేశ ప్రయోజనాలను ముందు పెట్టి భూములను త్యాగం చేశారు. అయితే గనుల తవ్వకాల తర్వాత గ్రామం ప్రమాదాల్లో చిక్కుకుంది. సింగరేణి సంస్థ మొదట స్నేహపూర్వకంగా వ్యవహరించినా, తర్వాత వ్యతిరేక వైఖరిని అవలంభించింది. గనుల తవ్వకాల వల్ల వెలువడిన మట్టితో ఆకాశాన్నంటే ఎత్తైన గుట్టలు నిర్మించారు. ఈ గుట్టలు గ్రామ వాతావరణంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి.

## శైలో బంకర్ నిర్మాణం: ప్రజల జీవనానికి విఘాతం

సింగరేణి సంస్థ, హరిజనుల నివాస ప్రాంతమైన అంబేద్కర్ నగర్ సమీపంలో శైలో బంకర్ అనే రైలు బోగీలను నింపే యంత్రాన్ని నిర్మించింది. ఈ యంత్రం నుండి వెలువడే కార్బన్, రసాయన కణాలు గ్రామ ప్రజల ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతున్నాయి. ప్రతి రోజు ఈ కాలుష్య ప్రభావంతో ప్రజలు అనారోగ్యాలకు



గురవుతున్నారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ సమస్యలు, అలసటతో బాధపడుతున్నారు.

## గ్రామంలో అనారోగ్య సమస్యలు

అంబేద్కర్ నగర్ కాలనీలో అనేక మంది మృత్యువాత పడుతున్నారు. చిన్న వయస్సులోనే అనారోగ్యం కారణంగా పిల్లలు తీవ్రంగా బలహీనపడుతున్నారు. కాలనీలోని ప్రతి కుటుంబం వైద్య చికిత్సల కోసం ఖర్చులపాలవుతోంది. ఉద్యోగ హామీలతో భూములు త్యాగం చేసిన ప్రజలు ఇప్పుడు వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఆర్థిక కష్టాల్లో ఉన్నారు.

## గ్రామ ప్రజల నిరసనలు

శైలో బంకర్ నిర్మాణంపై కాలనీవాసులు సింగరేణి అధికారులకు పలుమార్లు వినతులు సమర్పించారు. కాలుష్యం వల్ల తమ జీవితాలు నాశనమవుతున్నాయని వివరించారు. కానీ, సంస్థ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ప్రజల నిరసనలను విస్మరించి, పోలీసులను ఉపయోగించి వారి గొంతులను మూయించారు.

## ప్రజల డిమాండ్లు

కాలనీవాసులు తమ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని సింగరేణి సంస్థను కోరుతున్నారు. శైలో బంకర్‌ను వెంటనే తొలగించి, వారి ఆరోగ్యానికి కలిగే ముప్పును తగ్గించాలని, లేదంటే వారికి మరొక ప్రాంతంలో జీవనోపాధి కల్పించాలనే డిమాండ్లు చేస్తున్నారు. "భూములను త్యాగం చేసినప్పుడు మా కుటుంబాలకు హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు మా బ్రతుకులు నరకంగా మారాయి. పిల్లలు అనారోగ్యంతో మృత్యువాత పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో మా ప్రాణాలు త్యాగం చేయడం కూడా పెద్ద విషయం కాదు," అని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సమస్యలకు పరిష్కారం తప్పనిసరి

**కిష్టారం ప్రజల జీవనోపాధి, ఆరోగ్య రక్షణ, గనుల తవ్వకాల వల్ల కలిగిన సమస్యలకు పరిష్కారం కోసం తక్షణ చర్యలు అవసరం. ప్రజల ఆకాంక్షలను గౌరవించి, వారి ఆరోగ్యానికి, భవిష్యత్తుకు హామీ ఇచ్చినట్లుగా సింగరేణి సంస్థ ముందుకు రావాలి. ప్రజల శ్రేయస్సు దేశాభివృద్ధిలో భాగమని గుర్తించి తగిన నిర్ణయాలు తీసుకోవాలి.**

### గతం ప్రకృతి స్వర్గం, ఇప్పటి నరకం

**భూములను త్యాగం చేసిన కిష్టారం ప్రజల జీవనం ఇప్పుడు సిగ్గుచేటుగా మారింది. ప్రకృతి స్వర్గంలా ఉన్న గ్రామం, ఇప్పుడు కాలుష్య మయంగా మారింది. సింగరేణి సంస్థ చేసిన హామీలు ఆచరణలో నిర్లక్ష్యమవుతున్నాయి. ఈ సమస్యలపై ప్రభుత్వాలు, స్థానిక పాలకులు జోక్యం చేసుకొని, సమస్యలను పరిష్కరించాలి. ప్రజల జీవనోపాధి పునరుద్ధరణ కోసం కృషి చేయాలి.**

### వాతావరణ హాని నుంచి ఆరోగ్య రక్షణ వరకు

**కిష్టారం గ్రామం అందించిన త్యాగాన్ని గుర్తించి, సింగరేణి సంస్థ తగిన చర్యలు తీసుకోవడం అవసరం. కాలుష్యం నివారణ చర్యలు, శైలో బంకర్ తాత్కాలిక తొలగింపు, కాలనీవాసుల ఆరోగ్య సదుపాయాల కల్పన అత్యవసరం. ప్రజల జీవితాలను సంరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి.**

### తిరిగి ప్రకృతి ప్రాంగణం వైపు

**కాలుష్య హానులను తొలగించి, కిష్టారం గ్రామాన్ని తిరిగి ప్రకృతి ప్రాంగణంగా మార్చడమే ఈ సమస్యకు పర్యవసానం. సింగరేణి సంస్థ, స్థానిక అధికారుల సమన్వయం, గ్రామ ప్రజల డిమాండ్ల నెరవేర్చడం ద్వారా మాత్రమే ఇది సాధ్యమవుతుంది.**

# తహసిశిల్దార్ సునీతఎలిజిబెత్

**ముదిగొండ జనవరి 28(మహా ):** రేషన్ కార్డులలో కుటుంబసభ్యుల పేర్లు లేని,కార్డుదారులు కుటుంబసభ్యుల పేర్లను చేర్చుకునే అవకాశం ఉందని తాహశీసిల్దార్ కె సునీతఎలిజిబెత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రేషన్ కార్డులో కుటుంబసభ్యులను చేర్చుకునేందుకు సమీపంలోనే,మీసేవ కేంద్రాలను సంప్రదించి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.రేషన్ కార్డు నుంచి కుటుంబసభ్యులను తొలగించుకునేందుకు దరఖాస్తుతో నేరుగా తాహశీసి ల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు. ఈఅవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సునీత కోరారు.



# నర్సింహులగూడెంలో ట్రాక్టర్ బోల్తా

## ఆరుగురికి గాయాలు.. ఆసుపత్రి తరలింపు

**పాలేరు, జనవరి 28,మహా:** నర్సింహులగూడెం గ్రామంలో ఘోర ప్రమాదం తప్పింది.. 13మంది కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా కొట్టడంతో ఆరుగురికి గాయాలైయ్యాయి.. ఈ సంఘటన మంగళవారం కూసుమంచి మండలంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామానికి చెందిన 13మంది కూలీలు వ్యవసాయ కూలీ పనులకు నర్సింహులగూడెం గ్రామం సమీపంలోకి వెళు తున్నారు. అతి వేగంగా వెళ్తున్న ట్రాక్టర్ సబ్ స్టేషన్ సమీపంలోని మూలమలుపులో బోల్తా పడింది. ట్రాక్టర్ రోడ్డుకు కింది వైపునా పోలాల్లో పడిపోవడంతో ట్రాక్టర్లో ప్రయాణిస్తున్న 13 మంది మహిళా కూలీలు కిందపడిపోయారు. మహిళలు పెద్దగా కేకలు వేయడంతో స్థానికులు తక్షణమే స్పందించి అక్కడికి చేరుకుని బోల్తా పడిన కూలీలను రక్షించారు. గాయపడిన వారిని ఉన్నఫలంగా కూసుమంచి ఆసుపత్రి తరలించారు. ఆరుగురికి కూడా స్వల్ప గాయాలు కావడంతో అందరు ఊపిరిపిల్చుకున్నారు. గతంలో జీళ్ళచెరువు గ్రామంలో కూలీలతో ట్రాక్టర్ బోల్తా కొట్టిన ఘటనలో



ఇద్దరు మృతి చెందగా పదుల సంఖ్యలో కూలీలకు తీవ్రగాయాలు అయ్యాయి. కాగా నర్సింహులగూడెం లో జరిగిన ఘటనలో స్వల్ప గాయాలు కావడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది. ఈ సంఘటన విషయం తెలుసుకున్న కూసుమంచి ఎస్ఐ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. నర్సింహులగూడెం శివారులో ఓ రైతు మిర్చి వేరేందుకు వెళ్తున్న జుజులరావుపేటకు చెందిన కూలీలు గా స్థానికులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భట్టు వెంకన్న, భట్టు నాగేశ్వరరావులకు గౌరవ డాక్టరేట్



**కామేపల్లి,జనవరి 28 :మహా:** బహుముఖ ప్రజ్ఞాశాలి నేపథ్యగాయకులు కవి రచయిత సమాజ చైతన్యం కై పాటుపడుతూ నాలుగు వేలకు పైగా పాటలు రచించిన సేవకుడు భట్టు వెంకన్న కు,సమాజ సేవలో విశేషమైనకృషి చేశిన భట్టు నాగేశ్వరరావులకు 76వ, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్, ఇందిరా నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ పట్టాలను వెంకన్నకు కళ రంగంలో భట్టు నాగేశ్వర్ రావు కు సోషల్ సర్వీసెస్ కేటగిరిలో సిటీ సివిల్ కోర్ట్ సీనియర్ సూపర్డెంట్ డాక్టర్ పివిపి అంజనీ కుమారి మా మూవీ అసోసియేషన్ ప్రతినిధుల చేతిలో మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిల్మా నాయక్ మాట్లాడుతు హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదివే గిరిజన బాలబాలికలకు గత 12 సంవత్సరాలనుండి హాస్టల్ లేక విలువైన ఉచిత సిట్లను విడిచి వేళ్ళు చున్న సందర్బన్ని గుర్తించి తెలంగాణ అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ద్రుష్టి కి తీసుకెళ్లి హాస్టల్ నిర్మించాలని హైకోర్టు ద్వారా తీర్పు పొంది భారత దేశ ఎస్సీ,ఎస్టి కమిషన్ న్యూ ఢిల్లీ వరకు పోరాటం చేస్తున్న గొప్ప సేవకులు ఈ వి యన్ బ్రదర్స్ అని వారి సేవలను పలువురు పెద్దలు కొనియాడారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ సారస్వత పరిషత్ ప్రిన్సిపల్ డాక్టర్ సిల్మా నాయక్, ప్రభుత్వ ఉపాధ్యాయులు డాక్టర్ లకావత్ సిల్మా నాయక్, ప్రముఖ స్వచ్ఛంద సేవకులు విశ్వ గురు వరల్డ్ రికార్డ్స్, ఇండియన్ ఐకాన్ సేవరత్న వనమాలి అవార్డ్స్ గ్రహీత డాక్టర్ టి సురేందర్, డాక్టర్ చింతల శ్రీశైలం తదితరులు పాల్గొని డాక్టరేట్ పొందిన వీ. యన్. బ్రదర్స్ లకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముతాపురం గ్రామ శాఖ అధ్యక్షుడిగా బెల్లం వాసు ఎన్నిక



**నేలకొండపల్లి, జనవరి 28 మహా:** నేలకొండపల్లికి మండల పరిధిలోని ముతాపురం గ్రామానికి చెందిన బెల్లం వాసు కు మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా నియమించారు.. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి చురుగ్గా తీసుకు వెళ్లడంలో ముఖ్యపాత్ర పోషిస్తూ తనదైన శైలిలో ముద్ర వేసుకోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.కాగా అతను ఎప్పటినుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నమ్ముకోని తనవెంటే సైనికుల్లాగా పనిచేశారనే పేరు ఉంది. గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకుబడిన బెల్లం వాసు ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు, అభిమానులు అభినందించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ... నన్ను నమ్మి గ్రామ శాఖ అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన మండల పార్టీ కమిటీ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ నేతృత్వంలో గ్రామంలో ఏ పథకం వచ్చిన ప్రజలకు చేరవేసి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని తెలిపారు..

## ఆత్మ కమిటీ చైర్మన్‌గా కర్నాటి రామ కోటేశ్వరరావు



**బోనకల్, జనవరి 28, మహా:** మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ గా బోనకల్ మండలం రాయన్నపేట గ్రామానికి చెందిన కర్నాటి రామకోటేశ్వరరావు ం(కోటి)ని నియమించారు. అలాగే ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా రామాపురం గ్రామానికి చెందిన నల్లమోతు సత్యనారాయణ,ఆల్లపాడు గ్రామానికి చెందిన కందుల పాపారావు,షేక్ దస్తగిరిలో డైరెక్టర్లుగా నియమించారు.కర్నాటి రామ కోటేశ్వరరావు ప్రస్తుతం కలకోట సహకార సొసైటీ సంఘ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు.రాష్ట్రఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ముఖ్య అనుచరుడిగా ఉన్న కర్నాటి రామ కోటేశ్వరరావుకి ఆత్మ కమిటీ చైర్మన్ పదవి ఆత్మ కమిటీ చైర్మన్గా ఎన్నికైన కర్నాటి రామకోటేశ్వరరావుకు పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు,పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు,మండల సోషల్ మీడియా కన్వీనర్ దేగల వేలాద్రి,వివిధ గ్రామాల నాయకులు రామకోటేశ్వరరావుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

05
FOLLOW: @ANNTELUGU
28-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు మానుకోవాలి

**మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు**



**బోనకల్,జనవరి 28,మహా:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే ఎన్నో సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందనీ, అది చూసి తట్టుకోలేని బీఆర్ఎస్ నాయకులు తమ అక్కసి వెళ్ళగకుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.మంగళవారం రావినూతల గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజ్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం పైన నోటికొచ్చినట్లు మాట్లాడటం పై చేబ్రోలు వెంకటేశ్వర్లు తీవ్రంగా మండిపడ్డారు.జనవరి 26న రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు జారీ ప్రక్రియ చేపట్టిందనీ, అర్హులకు మోడల్ విలేజ్ లు ఎంపిక చేసి 100 శాతం అర్హత పత్రాలు అందజేశారని తెలిపారు. అంతే కాకుండా సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,,ఉప ముఖ్యమంత్రి భ విక్రమార్క స్పష్టంగా ప్రజలకు తెలియజేశారని అది కూడా తెలియకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పులు తిరిగి చెల్లిస్తూ,సంక్షేమ పథకాలకు నిధులు సమకూరుస్తూ ఆర్థిక శాఖ మంత్రిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా అహర్నిశలు పాటుపడుతున్న భట్టి విక్రమార్కని విమర్శించే అర్హత, స్థాయి కమల్ రాజుకు లేదని అది తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు.గత పది సంవత్సరాలలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కూడా బిఆర్ఎస్ పార్టీ అందించలేదని,ఆ పార్టీలో ఉన్న నాయకుల మనుగడ ప్రశ్నార్ధకం కావడంతో దిక్కుతోచని స్థితిలో ఏం చేయాలో తెలియక మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు.

## సమస్యలపై పరిష్కారానికై మేయర్‌కు విన్నపం



**ఖమ్మం సిటి, జనవరి 28, మహా:** ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధి 50 డివిజన్ లో పలు ప్రాంతంలో పేరుకుపోయిన నీటి,డ్రైనేజ్ , విద్యుత్ సమస్యలపై నగర మేయర్ పూనుకోల్లు నీరజా కు డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ నేతృత్వంలో ఆ ప్రాంత ప్రజలు వినతిపత్రం అందజేశారు. వేసవికాలం సమీపిస్తున్న సమయంలో నీటి ఎద్దడి నీ పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గత కొంత కాలంగా ప్రాంతంలో పేరుకుపోయిన డ్రైనేజీ మరియు విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన నగర మేయర్ పి.నీరజ సంబంధిత అధికారులతో మాట్లాడి,తక్షణమే నీటి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. వేసవి లో ప్రజలు ఎటువంటి నీటి సమస్య తో బాధపడకుండా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన ఆదేశాల మేరకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఆ ప్రాంత కాంగ్రెస్ నాయకులు బత్తుల తిరుమలరావు,గంట భీమయ్య, హుస్సేన్, మంగీలాల్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు కలలు కని నిజం చేసుకోవాలి



**ఖమ్మం రూరల్,జనవరి28,మహా :** తమ జీవితంలో ఎంత ఉన్నత స్థాయిలో ఉండాలో అన్న కలలను కని విద్యార్థులు వాటిని నిజం చేసుకోవాలని ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఐడిబిఐ) జనరల్ మేనేజర్ వెంకటేష్ అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐడిబిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో 8 కంప్యూటర్లు,1 ఇన్వర్టర్ ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... విద్యార్థి దశ అనేది ఎంతో ముఖ్యమైనదని క్రమశిక్షణతో కూడిన జీవిత ఎదుగుదలకు సోపానంగా నిలుస్తుంది అన్నారు. కాబట్టి విద్యార్థులు విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి తల్లిదండ్రులు ఊరికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ముమ్ముందు కూడా పాఠశాలకు తమ తరఫునుంచి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందుతాయి అన్నారు. అనంతరం సిపిఐ జిల్లా దండి సురేష్ తో కలిసి ఉపాధ్యాయులు,బ్యాంకు వారు కంప్యూటర్లు ఏర్పాటు చేసిన గదిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి, గొల్లగూడెం హెచ్ఎం ప్రసాద్ రావు , ఐడిబిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ , స్టాఫ్ రేపాకుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం, జనవరి - 28:మహా:** ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, నగరంలోని భక్త రామదాసు కళా క్షేత్రాన్ని సందర్శించి కళాక్షేత్రంలో చేపట్టిన ఆధునికీకరణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లు అయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళా క్షేత్రాన్ని ఆధునీకరించి ఆకర్షణీయంగా తయారు చేయాలన్నారు. భక్త రామదాసు కళా క్షేత్రంలో ఇంటీరియర్ మరింత ఆకర్షణీయంగా తయారుచేయడం, కళాక్షేత్రంలో సైడ్ ఫ్యాన్ లను తొలగించి, ఏసి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, వెనుక ఉన్న ప్రేక్షకులకు డయాస్ స్పష్టంగా కనిపించేలా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. కళాక్షేత్రం సౌండ్ ప్రూఫ్, లోపల ఆడియో వ్యవస్థ పక్కాగా ఉండేలా చూడాలని అన్నారు. కళాక్షేత్రంలో ముందు సీట్లలో కూర్చునే ప్రేక్షకులకు ఇబ్బంది కలగకుండా లైటింగ్ ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ అన్నారు.కళాక్షేత్రంలో చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలని, కళాక్షేత్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ పరిశీలన సందర్భంగా పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ మహేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధి కోసం మహిళా మార్ట్



**ఖమ్మం, జనవరి -28:మహా:** మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళా మార్ట్ ఏర్పాటు ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని పరిశీలించి, చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాల సమన్వయంతో గ్రామీణ మహిళా ఉత్పత్తులు అమ్మేందుకు వీలుగా మహిళా మార్ట్ ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకత తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని, అమ్మే ఉత్పత్తుల వివరాలు, తయారి విధానం, అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ఫ్లెక్సీ రూపంలో ప్రొడక్ట్ ప్రక్కన ప్రదర్శించే విధంగా చూడాలన్నారు. ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా మార్ట్ లోపల ఫర్నిచర్, ఇతర ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ఫిబ్రవరి 3వ వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. మహిళా మార్ట్ గ్రౌండ్ అయిన తరువాత మహిళా సంఘాలు వ్యాపార దృక్పథంతో లాభాలు వచ్చే విధంగా నడపాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా లాభదాయకంగా నడిచే యూనిట్లపై ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళా మార్ట్ మహిళా సంఘాల ద్వారా తయారు చేసే పదార్థాలకు బ్రాండింగ్ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి వస్తువుపై మేడ్ ఇన్ ఖమ్మం స్టిక్కరింగ్ ఉండాలని, పదార్దాల బ్రాండింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, డిపిఎం దర్గయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర మంత్రికి ఆహ్వానం



**ఖమ్మం సిటీ, జనవరి 28, మహా:** ఖమ్మం నాయి బ్రాహ్మణ సేవా సంఘం నగర కమిటీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని, ఎంపీ రఘురాం రెడ్డిని హైదరాబాదు క్యాంప్ కార్యాలయంలో కలుసుకుని ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంఘం నాయకత్వం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఫిబ్రవరి మొదటి వారంలో ఖమ్మంలో జరగబోయే నగర కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ రఘురాం రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని ప్రకటించారు. ప్రతి నాయి బ్రాహ్మణుడు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి పిలుపునిచ్చారు. మంత్రులను కలిసిన వారిలో నగర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు




# త్రిష అంటేనే విజయం..!

**ఖమ్మం , జనవరి 28, మహా:** త్రిష అంటేనే అచ్చమైన తెలుగులో విజయమని అర్థమని ఆ 'పేరుకు తగ్గట్టే అంతర్జాతీయ మహిళా క్రికెట్ పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలానికి చెందిన గొంగడి త్రిష రాణిస్తోందని తెలంగాణ రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మలేషియాలో జరుగుతున్న అండర్-19 మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీలకు ఎంపికై తొలి మ్యాచ్ లోనే అద్భుతమైన ప్రదర్శన చేసిందని పేర్కొన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికే కాకుండా భారతదేశానికి కూడా గర్వకారణమని తెలిపారు. అటు బ్యాటింగ్ ఇటు బౌలింగ్ లోనూ రాణించి ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచిందని కొనియాడారు. ఇంకా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రధాన మహిళా క్రికెట్ జట్టుకు ఎంపిక అవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ తోనే పల్లెలు అభివృద్ధి సాధ్యం



**నేలకొండపల్లి, జనవరి 28 మహా:** కాంగ్రెస్ తోనే పంచాయతీలు అభివృద్ధి సాధ్యమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. మండలం కేంద్రంలో రూ.10 లక్షలతో నూతనంగా ' నిర్మించనున్న సీసీ రోడ్ల కు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రతీ గ్రామానికి సీసీ రహదారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నాలుగు పథకాలు అన్ని వర్గాల వారికి అందిస్తుందని అన్నారు. అర్హత ఉన్న ప్రతీ లబ్దిదారుడు కు పథకాలు అందించేందుకు మంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. ఎవరూ ఆందోళన చెందనవసరం లేదని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక శ్రద్ధ తో పాలేరు లో అభివృద్ధి పరుగులు పెట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ లు వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, కుక్కల హనుమంతరావు, మైశా శంకర్, జెర్రిపోతుల అంజిని, షర్ఫుద్దీన్, దోసపాటి శేఖర్, కె.మల్లయ్య, వడ్డె జగన్, సామాల కోటేశ్వరరావు, పి.రాంభాస్కర్, మన్నె రవి, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు రూల్స్ పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయి



**సత్తుపల్లి రూరల్, జనవరి 28 , మహా:** రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని, నైపుణ్యం గల వారిని విద్యాసంస్థల బస్సు డ్రైవర్లుగా నియమించాలని సత్తుపల్లి సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో "జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు" జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన స్థానిక శ్రీ వాణి కళాశాలలో ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు నివారణ లక్ష్యంగా ఈ మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని సూచించారు. విద్యార్థులు రోడ్డు సిగ్నల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్, కారు నడిపేవారు హెల్మెట్ ధరించాలని సూచించారు.

## మైనార్టీ కమిటీ తరఫున భట్టికి ధన్యవాదాలు

**మధిర, జనవరి 28, మహా:** మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా మైనార్టీ నాయకులు షేక్ షేన్నును నియమించినందుకు పట్టణ మైనార్టీ నాయకుల తరపున ఉప ముఖ్యమంత్రి మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పట్టణ మైనార్టీ నాయకులు షేక్ జహంగీర్ గౌసుద్దీన్ లు ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ మాత్రమే కట్టుబడి ఉంది అని వారు తెలిపారు అదే విధానాన్ని కొనసాగిస్తూ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముస్లిం మైనార్టీ సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు.



## మంత్రివర్గంలో యాదవులకు ప్రాధాన్యం కల్పించాలి



**ఖమ్మం సిటీ, జనవరి 28, మహా:** రాష్ట్ర జనాభాలో 19 శాతం ఉన్న యాదవులకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్, జిల్లా కార్యదర్శి గుమ్మా రోశయ్య యాదవ్ రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. మధురానగర్ గోకుల కృష్ణ సేవా సమితి భవనంలో యాదవ మహాసభ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కూరాకుల నాగభూషణం యాదవ్ మాట్లాడుతూ, జిల్లా సదస్సులో అధిక సంఖ్యలో యాదవులు పాల్గొని నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని, యాదవుల సమగ్ర అభివృద్ధి కోసం తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా గొర్రెల సొసైటీకి కేటాయించిన నాలుగున్నర ఎకరాల భూమిని వేరే అవసరాలకు కేటాయించకుండా యాదవుల సొసైటీకి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం పట్టణం మరియు పరిసర గ్రామాల్లో 35 శాతం ఉన్న యాదవుల కోసం సుడా చైర్మన్ పదవిని కేటాయించాలని సూచించారు. తీర్మానాల అమలుకు ఫిబ్రవరిలో గ్రామస్థాయిలో ఉద్యమాలు ప్రారంభిస్తామని తెలిపారు. సమావేశంలో గుమ్మా రోశయ్య యాదవ్, భారీ మల్సూర్ యాదవ్, చిత్తారు ఇందుమతి యాదవ్, బట్టు షరాబంద్ యాదవ్, కోడి లింగయ్య యాదవ్, కొప్పుల నరసింహారావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసం చేశారు



**బోనకల్లు, జనవరి 28, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు గొప్పలు చెప్పి, ఆచరణలో తిప్పలు తెచ్చిందని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆరోపించారు. మంగళవారం బోనకల్లు మండలంలోని రావినూతల గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కమల్ రాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు రంగుల ప్రపంచం చూపిస్తామని చెప్పి ఇప్పుడు అంధకారంలో నెట్టిందన్నారు. ఎన్నికల హామీగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 6 గ్యారంటీల పథకాలను తక్షణమే అమలు చేస్తామని దేవుని సాక్షిగా ప్రమాణం చేశారని, కానీ వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాజీ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీపై మాట్లాడడం అవివేకమని పేర్కొన్న కమల్ రాజు, 2021లో అయన చేతుల మీదే ఐదు మండలాల్లో రేషన్ కార్డులు పంపిణీ చేసిన విషయం మరిచిపోయారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్రామాలకు మాత్రమే సంక్షేమ పథకాలను అందించేందుకు ఏడాదిన్నర సమయం తీసుకుందన్నారు. మిగిలిన 126 గ్రామాలకు సంక్షేమ పథకాలు ఎప్పుడు అందిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మోదుగుల నాగేశ్వరరావు, కొమ్మినేని ఉపేందర్, పారా ప్రసాద్, తన్నీరు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు

## పథకాల కు సంబంధించి ఆన్లైన్ పనులు పూర్తి చేయాలి



**నేలకొండపల్లి, జనవరి 28 మహా:** ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు పథకాలకు సంబంధించిన ధరఖాస్తుల ఆన్లైన్ నమోదు ను శర వేగంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది తో ప్రత్యేక రివ్యూ సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు సంబంధించి అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని. వాటిని వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో నర్సరీలలో మొక్కలు ఎండిపోకుండా వాటికి సంరక్షణ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మల్టీపర్పస్ వర్కర్స్ వేతనాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి సి. హెచ్. శివ, ఈజీఎస్ ఏపీవో ఆర్.సునీత, ఈసీ శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు, టీఏ లు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# రహదారుల విస్తరణతో పర్యాటకం అభివృద్ధి

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి మంత్రి "తుమ్మల" లేఖ
- ఆర్. ఓ. ఎన్. హెచ్ ఏఐ కి కూడా లేఖ రాసిన మంత్రి
- ఖమ్మం జిల్లా రహదారులను విస్తరించాలని తుమ్మల వినతి
- పలు బ్రిడ్జిలను నూతన నిర్మాణాలు చేపట్టాలని కోరిన మంత్రి
- రహదారులతో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయండి
- పలు జాతీయ రహదారుల నిర్మాణం చేయాలని కోరిన మంత్రివర్యులు తుమ్మల



**ఖమ్మం, జనవరి 28, మహా:** కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన లేఖలో పేర్కొన్నారు. రహదారుల నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తుమ్మల అన్నారు. ఈ లేఖలో ప్రధానరహదారుల అభివృద్ధి, బ్రిడ్జిల నిర్మాణం, బ్రిడ్జిల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైన్ నిర్మాణం, నూతన జాతీయ రహదారుల నిర్మాణం, పాత బైపాస్ మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. జాతీయ రహదారుల నిర్మాణంతో పక్క రాష్ట్రాలకు రవాణా వ్యవస్థ మెరుగు పడుతుందన్నారు. దేశంలోనే దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం, గిరిజన సంప్రదాయానికి నిలువుటద్దమైన (తెలంగాణ కుంభమేళ) కు దేశ నలుమూలల నుంచి అత్యధిక సంఖ్యలో పర్యాటకులు, భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. దీంతో పాటు మెరుగైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, రాకపోకలకు ఉంటుందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను ఇప్పుడు రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. పర్యాటక అభివృద్ధికి రహదారుల నిర్మాణంతో దోహదపడుతుందన్నారు. రోడ్ల నిర్మాణంతోనే ప్రగతి బాటకు అడుగులు పడతాయన్నారు. అలాగే రీజనల్ ఆఫీసర్ నేషనల్ హైవేస్ హైదరాబాద్ కు లేఖ రాశారు.

**లేఖలో ప్రస్తావించిన ప్రధాన వివరాలు ఇలా....**

- ఖమ్మం నాయుడుపేట జంక్షన్ నుండి మున్నేరు బ్రిడ్జి వరకు నాలుగు లైన్ల రహదారి, డివైడర్, సెంట్రల్ లైటింగ్ మంజూరి చేయాలని (3 బ్లాక్ స్పాట్స్ ఉన్నందున) కేంద్ర మంత్రిని కోరారు.
- ఖమ్మం అశ్వరావుపేట రోడ్డులో కొణిజర్ల, కల్లూరు, పెనుబల్లి, దమ్మపేట నాలుగు పట్టణాలలో నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, సైడ్ కాలువలు, డివైడర్ మరియు సెంట్రల్ లైటింగ్ మంజూరి చేయాలన్నారు.
- వైరా వద్ద కట్టలేరు వాగుపై, సత్తుపల్లి వద్ద తమ్మిలేరు వాగుపై బ్రిడ్జిలను విస్తరించి నూతనంగా నిర్మించాలని లేఖలో పేర్కొన్నారు.
- నూతనంగా 365 ఎ జాతీయ రహదారి కోదాడ ఖమ్మం మధ్య నిర్మించడం జరిగిందని, గతంలో నిర్మించిన రోడ్డును అభివృద్ధి చేయకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తక్షణమే కోదాడ ఖమ్మం రోడ్డులో వెంకటగిరి నుంచి వెంకటాపురం వరకు రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయాలని కోరారు.
- సారపాక నుంచి ఏటూరునాగారం వరకు నూతన జాతీయ రహదారిని మంజూరి ఇవ్వాలని కోరారు. జాతీయ రహదారితో అశ్వాపురం, మణుగూరు వద్ద పారిశ్రామిక అభివృద్ధి మరియు భద్రాచలం, మేడారం భక్తులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు.
- జగ్గయ్యపేట నుండి కొత్తగూడం వరకు వయా బోనకల్, వైరా, తల్లాడ నూతన జాతీయ రహదారి మంజూరి చేయాలని దీనివల్ల రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందన్నారు.
- సారపాక నుండి రేచర్ల (ఆంధ్రప్రదేశ్) వయా బూర్గంపాడు, వెంకటాపురం, ముల్కలపల్లి, దమ్మపేట, మండలపల్లి మరియు అల్లిపల్లి వరకు నూతన జాతీయ రహదారిగా ప్రకటించి, అభివృద్ధి చేయాలన్నారు.

## పొన్నెకల్లో సంక్షేమ పథకాలలో విజయం



**కామేపల్లి జనవరి 28 (మహా) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన నాలుగు సంక్షేమ పథకాల అమలులో మండల పరిధిలోని పొన్నేకల్ గ్రామం విజయం సాధించిన సందర్భంగా గ్రామస్తులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పాలాభిషేకం చేసిన అనంతరం మాట్లాడుతూ నాలుగు పథకాలు అమలులో భాగంగా మండల పరిధిలోని పైలెట్ ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన పొన్నేకల్ గ్రామం నాలుగు పథకాలు అమలులో పూర్తిగా విజయం సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి వ్యవసాయ మార్కెట్ ఇల్లందు డైరెక్టర్ భావ్ సింగ్ ఆ పార్టీ జిల్లా నాయకులు మద్ది నేని రమేష్ మండల నాయకులు గుజ్జులపూడి రాంబాబు దమ్మ లపాటి సత్యం మలోత్ సరిరామ్ నాయక్ లక్ష్మణ్ నాయక్ దొడ్ల వేణు దేవండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమరశీల పోరాటాలు అవసరం



**ఖమ్మం సిటీ, జనవరి 28 , మహా:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం అంబేద్కర్ భవన్‌లో జరిగిన విలీన సభ ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి చారిత్రక ఘట్టంగా నిలిచింది. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ కేంద్రం వరకు వేలాది మంది విద్యార్థులతో నిర్వహించిన భారీ ప్రదర్శన సభకు ప్రాథమిక మైదానంగా నిలిచింది. సభలో ప్రధానోపన్యాసకులుగా పాల్గొన్న రాష్ట్ర మాజీ అధ్యక్షులు బి. ప్రదీప్ మాట్లాడుతూ, విద్యార్థి పోరాటాలకు ఖమ్మం జిల్లాకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. ఐదు దశాబ్దాలుగా విద్యార్థుల హక్కుల కోసం కొనసాగుతున్న పోరాటాలను ప్రస్తావిస్తూ, ఈ ఐక్యత బలమైన విద్యార్థి ఉద్యమాలకు పునాది వేస్తుందని తెలిపారు. సమానత్వ సాధన కోసం విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో కూడిన సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది నాయకులు పాల్గొన్నారు.

## రహదారికు నిధుల కేటాయించిన భట్టికి ధన్యవాదాలు



**బోనకల్, జనవరి 28, మహా:** మండల పరిధిలోని గార్లపాడు గ్రామం నుండి నాగులవంచ వరకు (వయా రామాపురం) బీ.టి రోడ్ విస్తరణకు 2.23 కోట్ల రూపాయల నిధులు నేడు మంజూరు చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి రామాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అండగా నిలుస్తూ కృషి చేస్తున్న పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ కి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావుకి,మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబుకి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామకోటేశ్వర రావుకి,మండల కాంగ్రెస్ పార్టీకి,గ్రామ కాంగ్రెస్ పార్టీ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు.

## సీయోను విమోచన పండుగలు



**నేలకొండపల్లి, జనవరి 28 మహా :** మండల కేంద్రంలో హోలీ స్పిరిట్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో సీయోను విమోచన పండుగలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాల కు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మూడు రోజుల పాటు విజయవంతగా జరిగాయి. ముగింపు సందర్భంగా. పలువురు పాల్గొని ప్రసంగించారు. దేవుని మార్గం'లో ప్రతీ ఒక్కరూ పయనించాలని సూచించారు. ఏసు క్రీస్తు పాటలతో ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో షాలేమ్ గ్రేస్ పవర్ మినిస్ట్రీస్ దైవ..పీటర్ (విజయవాడ), కృపా మినిస్ట్రీస్ మాథ్యూస్ (గుంటూరు), బెరాకా అపొస్తలిక్ మినిస్ట్రీస్ జెఫన్యా శాస్త్రి (విశాఖపట్నం), నిర్వాహకులు పాస్టర్ పి.ప్రశాంత్ కుమార్, పి. శామ్యూల్, పి.జోయేల్ తదితరులు పాల్గొన్నారు.

## కొరిపల్లి శ్రీనివాస్‌కు డాక్టరేట్




**ఖమ్మం సిటీ, జనవరి 28: మహా:** హైదరాబాద్లోని రవీంద్రభారతిలో సోమవారం సాయంత్రం డాక్టరేట్ ప్రధానోత్సవం వైభవంగా జరిగింది. "వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్" ద్వారా చేసిన సేవలకు గుర్తింపుగా న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ డాక్టరేట్‌ను కొరిపల్లి శ్రీనివాస్‌కు ప్రదానం చేసింది. యూనివర్సిటీ వ్యవస్థాపకుడు బిషప్ పాలంగి జోసెఫ్ చేతుల మీదుగా ఈ గౌరవం అందించారు. కొరిపల్లి శ్రీనివాస్ ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పాతలింగాల గ్రామానికి చెందినవారు. తండ్రి వెంకయ్య, తల్లి వెంకటమ్మల 13వ సంతానంగా జన్మించిన శ్రీనివాస్ చదువుల నిమిత్తం ఖమ్మం చేరుకుని అక్కడ స్థిరపడ్డారు. జహీర్‌పుర గుట్టలబజార్ ప్రాంతంలో నివసిస్తూ సేవా కార్యక్రమాలకు అంకితమయ్యారు. కొరిపల్లి శ్రీనివాస్‌కు ముగ్గురు సంతానం. రెండో కూతురు వేద సంహిత ఐదు సంవత్సరాల క్రితం మరణించగా, ఆమె జ్ఞాపకార్థంగా "వేద సంహిత మెమోరియల్ ట్రస్ట్"ను స్థాపించారు. ఈ ట్రస్ట్ ద్వారా పేదల శ్రేయస్సు కోసం ఆయన చేపట్టిన సేవలు విశేషంగా నిలిచాయి. ఈ సేవలకు గుర్తింపుగా న్యూ లైఫ్ థియోలాజికల్ యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్‌ను అందించింది.

## బ్లాస్టింగ్, వ్యర్థాలతో నష్టపోతున్నా...
# జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రైతు



**నేలకొండపల్లి, జనవరి 28 మహా:** పంట పొలం పక్కన ఉన్న గ్రానైట్ క్వారీ వలన వాటి నుంచి వచ్చే వ్యర్థాలు, బ్లాస్టింగ్ వలన తను పంట నష్టపోతున్నానని...ఓ రైతు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బోదులబండ గ్రామానికి చెందిన రైతు వెంకటనర్సమ్మ అనే మహిళ రైతు కు సర్వే నెంబర్ 420 లో 6.39 కుంటల భూమి ఉంది. కాగా దాని పక్కనే ఉన్న క్వారీ నుంచి వ్యర్థాలు పంట పొలం లోకి వస్తున్నాయని, అదే విధంగా బ్లాస్టింగ్ వలన రాళ్లు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక తహశీల్దార్ తో పాటు, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తమరు న్యాయం చేయాలని కోరారు.

## ప్రజా ప్రతినిధులను సన్మానించిన టీబీజీకేఎస్



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 28 ,మహా:** రామవరం టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ బృందానికి పదవి విరమణ సందర్భంగా సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి, రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాని వీరభద్రం పాల్గొన్నారు. టీబీజీకేస్ ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన తాజా మాజీలు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ , మాజీ ఎంపీపీ బాదవత్ శాంతి, ఎంపీటీసీ కూసాన వీరభద్రం , వార్డు కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు , బండారి రుక్మంగాధర్ రావు, అంబుల వేణుగోపాల్, దూడల బుచ్చయ్య, కేశం శెట్టి సుజాతలను ఘనంగా సన్మానించారు . జాతీయ కార్మిక రత్న అవార్డు తీసుకున్న రాసూరి శంకర్ ను, సెంట్రల్ వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ ఎన్నికైన శైలేష్ కిరణ్ ను సన్మానించారు. వీరితో పాటు వివిధ యూనియన్లలో పనిచేసిన వారు టీబిజికేస్ మీద నమ్మకంతో గతంలో టీబీజీకేస్ గుర్తింపు కార్మిక సంఘంగా ఉండి కార్మికులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేసిందని గుర్తు చేసుకుంటూ 20 మంది టీబీజీకేఎస్ యూనియన్ లో జాయిన్ అయ్యారు.

## సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ తరగతులు



**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 28 , మహా:** యస్ అండ్ పి.సి ట్రెనింగ్ సెంటర్, కార్పోరేట్ ఆధ్వర్యంలో వివిధ ఏరియాల 26 మంది సెక్యూరిటీ సిబ్బందికి మంగళవారం నుండి నాలుగు రోజులపాటు జరిగే 48వ బ్యాచ్ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ తరగతులను యస్ అండ్ పి.సి కొత్తగూడెం ట్రెనింగ్ సెంటర్లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రెనింగ్ అధికారి యం. డి. జాకీర్ మాట్లాడుతూ, యస్ అండ్ పి.సి. విభాగంలో వృత్తి నైపుణ్యం మెరుగు పరచేందుకు శిక్షణ అవసరమని గుర్తించిన యాజమాన్యం 2006వ సంవత్సరం నుండి కొత్తగూడెం కేంద్రంగా వృత్తి శిక్షణనివ్వడం జరుగుతోందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని తెలిపారు. ప్రతి యూనిఫాం సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్ అండ్ పి.సి. విభాగంలో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ట్రాఫిక్ కంట్రోల్‌లో శిక్షణనివ్వడం జరుగుతుందని, నాలుగు రోజుల శిక్షణ కాలంలో కోర్స్‌లో ట్రాఫిక్ కంట్రోల్ ఆవశ్యకత, ట్రాఫిక్ పాయింట్‌మన్ విధులు, ట్రాఫిక్ రూల్స్, మరియు రెగ్యులేషన్స్, హ్యాండ్ సిగ్నల్స్, మాండేటరీ, కాషనరీ, ఇన్‌ఫర్మేటరీ సిగ్నల్స్?పై పూర్తి అవగాహన, ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం తదితర అంశాల గురించి అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే బోధించడం జరుగుతుందని తెలిపారు.

# ఊరంతా సందడే

- ధర్మతండాలో నాలుగు పథకాలు అమలు
- 7 పంచాయతీలలో 3వేలమంది రైతులందరికీ రైతు భరోసా
- రెండు పథకాలకు ఒకే రోజు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం
- త్వరలో ఇందిరమ్మ ఇండ్లకు శంఖుస్థాపన
- హర్షం వ్యక్తం చేస్తున్న ధర్మతండా వాసులు..



**పాలేరు, జనవరి 28,మహా:** గిరిజన తండాలో ఆనందం వెల్లివిరిసింది.. ఊరంతా సందడే సందడిగా మారింది.. మోడల్ విలేజ్‌గా ఎన్నికైనా అతిచిన్న పంచాయతీకి వారం లభించింది.. 41పంచాయతీలు కల్గిన మండలంలో ఆ పంచాయతీని మోడల్ విలేజ్‌గా ఎంపిక చేయడం పట్ల తండా వాసులు అదృష్టవంతులు అయ్యారు. అంతే కాకుండా నాలుగు పథకాలు ఒకే రోజు అమలు కావడంతో ఆ పంచాయతీ ప్రజలు ఆనందం అంతా ఇంతా కాదు... ఎక్కువ మందికి ప్రభుత్వ పథకాలు అందనుండటంతో ఆ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.. నాలుగు పథకాలు ఒకే రోజు అమలు అయిన ధర్మతండా గ్రామ ప్రజలు సంతోషంలో మునిగిపోవడంతో సందడి వాతావరణం నెలకొంది. పూర్తి వివరాల్లోకి వెళ్తే తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఈ నాలుగు ప్రభుత్వ పథకాలను ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా మండలానికొ పంచాయతీ చొప్పున ఎంపిక చేసి, ఆ పంచాయతీ లో నాలుగు పథకాలను అమలు చేసే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. అందుకు గాను ఆ గ్రామ పంచాయతీ లో ప్రత్యేకంగా గ్రామ సభలను ఏర్పాటు చేసింది. లబ్దిదారులను ఎంపిక చేసి గ్రామసభలో ప్రకటించారు. అనంతరం 26న గణతంత్ర దినోత్సవం రోజున లబ్దిదారులకు నాలుగు పథకాలను అమలు చేశారు.

### ధర్మతండా కు వరం..

రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలు చాలా ఇంపార్టెంట్.. కాగా అందులో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం అంటే ఎంత అదృష్టం. అందులో భాగంగానే కూసుమంచి మండలంలోని ధర్మతండా గ్రామ పంచాయతీని అధికారులు ఎంపిక చేశారు. మండలంలోనే అతి చిన్న పంచాయతీ, మొత్తం గిరిజనులు నివాసం ఉండే ప్రాంతం కావడంతో ఆ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగింది. తండాలో మొత్తం 214కుటుంబాలు నివాసం ఉంటున్న ఆ గ్రామంలో 350కి పైగా ఓట్లు ఉన్నాయి. అలాంటి గ్రామ పంచాయతీలో ఆ నాలుగు పథకాలను ఒక రోజే అమలు చేయడంతో ఆ తండాకు వారం లభించింది అని మండలంలో చర్చ జరుగుతోంది.

### ఊరంతా లబ్ధిదారులే

ధర్మతండా పంచాయతీ అతి చిన్న గ్రామం కావడంతో ఆ గ్రామంలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకం లభించినట్టైంది. భూమి లేని పేద ప్రజలకు 53 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించింది. వీరందరికి రూ.12వేల చొప్పున బ్యాంక్ ఖాతాలో నేరుగా డబ్బులు జమ అయ్యాయి. అలాగే 275 మంది రైతులకు ఆత్మీయ భరోసా పథకం వర్తించింది. వీరందరికి మంగళవారం వారందరి ఎకరానికి రూ. 6వేల చొప్పున బ్యాంక్ ఖాతాలో డబ్బు జమ అయ్యాయి. అలాగే 26మందికి రేషన్ కార్డులు, 54మందికి ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వీరందరికి నియామక పత్రాలను అధికారులు అందించడం జరిగింది. ధర్మతండాలో మొత్తం 314 కుటుంబాలు కల్గి ఉండగా, ప్రతి ఒక్క కుటుంబానికి ఒక ప్రభుత్వ పథకం అమలైనట్లు ప్రజలు భావిస్తున్నారు.

## 2970మంది రైతులకు రైతు భరోసా..

కూసుమంచి మండలంలోని 41పంచాయతీల్లో 20,161 మంది రైతులు, 41,396 ఎకరాలకు భరోసా పథకం వర్తిస్తుంది. అయితే ఒక రెవెన్యూ గ్రామాన్ని ఎంపిక చేయడంతో కూసుమంచి రెవెన్యూ గ్రామంలోని ఏడు పంచాయతీల్లో 2970మంది రైతులకు 6853 ఎకరాలకు రూ. 6వేల చొప్పున రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయినట్లు అధికారులు చెబుతున్నారు. దీంతో రాష్ట్రంలోనే అత్యధికంగా రైతులకు వచ్చిన ఏకైకా రెవెన్యూ విలేజ్ కూసుమంచి కావడం గమనర్హం. దీంతో ఏడు పంచాయతీల్లో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### 7 పంచాయతీలకు రైతు భరోసా విడుదల..

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో ఒక రెవెన్యూ గ్రామాన్ని ఎంపిక చేసిన ప్రభుత్వం, ఆ గ్రామ రైతులందరికీ రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేసింది. అయితే రాష్ట్రంలో ఒక పంచాయతీ లేదంటే రెండు, మూడు పంచాయతీలకు కలిపి ఒక రెవెన్యూ గ్రామం ఉండోచ్చు. కానీ రాష్ట్రంలోనే అత్యధిక పంచాయతీలు కల్గిన రెవెన్యూ గ్రామం..కూసుమంచి రెవెన్యూ గ్రామం. మండలంలో మొత్తం 41పంచాయతీలు ఉండగా 18 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఇందులో అతి పెద్ద రెవెన్యూ గ్రామం కూసుమంచి. ఈ రెవెన్యూ గ్రామం పరిధిలో ఏడు పంచాయతీలు ఉన్నాయి. అయితే ఒక పంచాయతీ ని మోడల్ విలేజ్‌గా ఎంపిక చేస్తే ఆ పంచాయతీ ఉన్న రెవెన్యూ గ్రామం మొత్తం రైతులకు ప్రభుత్వం రైతు భరోసా నిదులను రైతుల ఖాతాలో వేశారు. కూసుమంచి రెవెన్యూ పరిధిలో కూసుమంచి, ధర్మతండా, గంగబండతండా, గుర్వాయిగూడెం, కిష్టాపురం, తుర్కగూడెం, నర్సింహులగూడెం పంచాయతీ లు ఉన్నాయి. దీంతో ధర్మతండా పంచాయతీ పుణ్యానా ఏడు పంచాయతీల్లో ఉన్న రైతులందరికీ రైతు భరోసా పథకాన్ని ప్రభుత్వం అమలు చేసింది.

## బ్యాంకులు పటిష్ఠ భద్రతను ఏర్పాటు చేసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 28 , మహా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులతో మంగళవారం ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ముఖ్యంగా ఇటీవల వరంగల్ మరియు బీదర్ ప్రాంతాలలో బ్యాంకులలో జరిగిన దొంగతనాలను ఉద్దేశించి, అలాంటి సంఘటనలు జిల్లాలో జరగకుండా బ్యాంకు అధికారులు తమ తమ బ్యాంకులకు సంబంధించి పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బ్యాంకుల లోపల మరియు వెలుపల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులలో ఉండే సెక్యూరిటీ అలారం యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఏటిఎం లలో నగదును లోడ్ చేసేటప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, అక్కడ సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు. సామాజిక బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై బ్యాంకుల తరపునుండి కూడా జిల్లా ప్రజలకు నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందులో భాగంగా కరపత్రాలను,పోస్టర్లను తయారుచేసి ముఖ్యమైన ప్రదేశాల్లో అతికించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడి నగదును కోల్పోయిన బాధితులకు నేరగాళ్ల అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడిన నగదును త్వరితగతిన వారికి అందేలా పోలీస్ శాఖతో సమన్వయం పాటిస్తూ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ప్రభుత్వ ఇన్సూరెన్స్ స్కీములకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించి వారు జీవిత బీమాలు చేసుకునే విధంగా ప్రచారం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్ , జిల్లాలోని అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.